PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 243 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 30 ఆగస్టు 2025


భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం:మంత్రి సీతక్క




భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలి






## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

### రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

**- జిఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు మిగతాది 2లో...

# జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

### రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది

**జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి**

**తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి డిమాండ్**



**న్యూఢిల్లీ,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):**రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ-సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్‌ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి.. పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం మిగతా2లో...

## రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం




**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**


## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమన్న మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య**

**ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నామన్న లోకేశ్**

**అమరావతి, 29(పిసిడబ్ల్యు న్యూస్):**2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతాది 2లో...




## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**






## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

**హైదరాబాద్,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా.. మిగతా2లో...



## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

2లో.

### : టోక్యోలో మోదీ

**టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం**

**ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని**

**త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా**

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

### ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

**హైదరాబాద్,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** హైదరా బాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారం భం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్‌ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు మిగతా2లో...



## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

**అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్**

**విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష**




**హైదరాబాద్,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):**పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. మిగతాది 2లో...

## ఆగని వానలు

- అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..
- ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే
- ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా



## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

(మొదటి పేజి తరువాయి)

సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి.

## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

**టోక్యో,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవల ం వ్యూహా త్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్ర మాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు.

## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)



ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రు లు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపా దనలతో మొత్తంగా రూ. 2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

## భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం:మంత్రి సీతక్క



**హైదరాబాద్,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ. 22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ. 352 కోట్లు, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ. 374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**(మొదటి పేజీ తరువాయి)**

విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి**

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట**

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం

**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**



**అమరావతి,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):**


జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ**

**ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**

**హైదరాబాద్,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు,



అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

## ఆగని వానలు

**హైదరాబాద్,ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పందించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో మీరు అత్యంత చురుకైన నాయకులలో ఒకరు. నిజాం కళాశాల పూర్వ విద్యార్థిగా, మీరు ఎక్స్ వేదికగా మా సమస్యలను ముందుగానే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము అని సుమన అనే విద్యార్థిని ట్వీట్ చేశారు. ఇటీవలే నేను నిజాం కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశాను. టీసీ తీసుకునేందుకు వెళ్తే.. ఆర్టీఎఫ్ రూ. 28 వేలు, ఎంటీఎఫ్ రూ. 14 వేలు చెల్లించాలని అడిగారు. ఇప్పటి వరకు తమకు ఫైనల్ ఇయర్ స్కాలర్‌షిప్ చెల్లించలేదు. మాది మధ్య తరగతి కుటుంబం.. దయచేసి తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నట్లు సుమన్ ప్రభుత్వాన్ని కోరారు.

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎలాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** భూ..భారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూభారతి దరఖాస్తుల పరిశీలన, వాటి పరిష్కారానికి తీసుకుంటు న్న చర్యలపై ఆర్డీవోలు, తహసీల్దార్ల తో సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. మండలా ల్లో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులను పరిష్కరించారు, ఇంకా ఎన్ని దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉంది, ఎన్ని దరఖాస్తులు రిజెక్ట్ అయ్యాయి, రిజెక్ట్ అయిన దరఖాస్తులలో ఏ కారణాల తో రిజెక్ట్ అయ్యాయి, వచ్చిన దరఖాస్తులలో వివాదాస్పద భూములు ఉన్నాయా, వారసత్వ భూముల విషయంలో సక్సెషన్ దరఖాస్తులను పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారనే వివరాలు, సాదా బైనామా దరఖాస్తుల గురించి కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడు తూ పరిష్కారానికి ఆమోద యోగ్యం కాని దరఖాస్తుల ను ఏయే కారణాలతో తిరస్కరించడానికి ఉన్న కారణాలను తెలియజేస్తూ వివరాల నివేదికను తహసీల్దార్లు అంద జేయాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యల్లో భాగంగా తీసుకుంటున్న చర్యల్లో తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు అందుబాటులో లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని, వారితో సర్వే ప్రక్రియ ను పూర్తి చేసి భూ సమస్యల ను పరిష్కారం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కేసుల్లో సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతాం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం**



**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలు, తీసుకున్న చర్యలు, పరిహారం తదితర అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడు తూ ఎస్సి, ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు వెల్లడించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామ న్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశం ప్రతి మూడు నెలలకోసారి నిర్వహిస్తామన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలను ఎజెండాలో పొందుపర్చుతా మన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి. గణేష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఈవి శ్రీనివాస్ రావు, చుంచు రాజేందర్, సింగారపు రవిప్రసాద్, హరి జవహర్ లాల్, రడపాక పరంజ్యోతి, ఆర్డీవో రాథోడ్ రమేష్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఏసిపిలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవ ర్యాలీ





**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా, ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి యూనిట్లు సంయుక్తంగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించు కుని, ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ నుండి ఎల్కతుర్తి సర్కిల్ వరకు క్రీడల అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ కో..ఆర్డినేటర్ అసోసియేట్ ఫిజికల్ డైరెక్టర్ డా. కె. రవీందర్ నాయకత్వంలో నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ శ్రీకారం చుట్టి, యువతలో క్రీడలు మరియు ఫిట్‌నెస్ ప్రాముఖ్యత పై అవగాహన పెంచడంలో ఎస్ ఆర్ యూనివర్సిటీ తీసుకున్న ఈ ఆరంభాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. ఏ.వి.వి. సుధాకర్, వ్యవసాయ డీన్ డా. భూపాల్ రాజు, డా. మోహన కీర్తి, అలాగే ఎన్ సి సి ఆఫీసర్లు లెఫ్టినెంట్ రాజేశ్వర్ రావు, హరి బాబు హాజరై, విద్యార్థులను క్రీడలలో చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శిస్తు, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు ఎన్ సి సి కేడెట్లు ఉత్సాహంగా పాల్గొని, "స్పోర్ట్స్ – ద – స్పిరిట్ ఆఫ్ లైఫ్" అనే సందేశాన్ని ప్రజల్లో వ్యాప్తి చేశారు. చివరగా, ఫిట్‌నెస్, క్రీడా స్ఫూర్తి, ఆరోగ్యకరమైన జీవన శైలిని సమాజంలో ప్రోత్సహించేందుకు ప్రమాణం చేశారు.

# తెలంగాణ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి



**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ పోచమ్మ మైదాన్ డి మార్ట్ సెంటర్లో ఏఐసిటియు ఆధ్వర్యంలో ఎం.డి మహబూబ్ పాషా నాయకత్వన ఆటో కార్మికులు నూతన బోర్డును ఆవిష్కరణ చేశారు. వరంగల్ జిల్లాఏఐసిటియు ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం నిరంతరం రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింప జేయాలని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తి వేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కు నెలకు 4500 రూపాయ లు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈ.ఎస్.ఐ. పి.ఎఫ్, రవాణా సౌకర్యాలు కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి కాయల రత్నం, ఎస్డి బాబా ఎం.డి ఫర్విజ్, రహమతు ల్లా, ముస్తఫా, హుస్సేన్ నాయక్, ఆఫీల్ చారి బాజీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ పోటీల కార్యక్రమం




**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** కిట్స్ కాలేజీ డైరెక్టర్ రమేష్ రెడ్డి సూచన మేరకు నిర్వహించిన ఈ కార్యక్ర మం కిట్స్ వాకర్స్ అధ్యక్షు లు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ పోటీలకు వాకర్స్ సభ్యులం దరు ఎంతో ఉత్సహంతో ముందుకు వచ్చి పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులు గా డిస్ట్రిక్ట్ వాకర్స్ 303 క్యాబినెట్ సెక్రటరీ రాం చందర్, పి ఆర్ ఓ ఉపేందర్ లు విచ్చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు సంయుక్త కార్యదర్శి బొక్క కుమార్, అశోక్, కోశాధికారి గూడూరు లక్ష్మీ నారాయణ, ముఖ్య సలహా దారులు బోడ యుగంధర్, చకిలం చంద్రశేఖర్, దూబల భాస్కర్, మూరాల శంకర్ రావు, ఏ.మధు సూదన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మస్నా కుమార్, గణేష్, వేల్పుల తిరుపతి, వల్లాల శ్రీకాంత్, మేకల ప్రకాష్, వీసం తిరుపతి రెడ్డి, అనిల్ రెడ్డి, ఏరుకొండ రమేష్, టీచర్ సత్యనారాయణ, సత్తెన్న, వల్లాల సదానందం లు పాల్గొన్నారు అనంతరం పోటిల్లో పాల్గొన్నవారు మొదటి, రెండవ, మూడవ బహుమతి గెలుపొందిన వారికి సభ్యులందరు ఈ సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు.

# కేజీబీవీ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం



**ఏటూరు నాగారం, ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేజీబీవీ ఏటూరు నాగారం పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. హాకీ యాత్రికుడు అయిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మీడె అరుణ పాల్గొని మాట్లాడుతూ దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకెళ్ళు విశ్వ వేదికలపై మువ్వన్నెల జెండా ఎగురవేసి కీర్తి పతాకాలను తీసుకొచ్చేవి క్రీడలు. క్రీడాకారులను ప్రోత్సహిద్దాం. తెలుగు భాషా దినోత్సవం గురించి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు జరుపుకుంటాము అని, తెలుగు భాషా మనకు కన్న తల్లి లాంటిది. తెలుగు మన మాతృభాషా తెలుగు భాషను ఎవరు కూడా మరువకూడదు అని తెలియజేసారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులందరు, విద్యార్థినీలు అందరు పాల్గొనడం జరిగింది.

# అంజుమ్ హైదర్ వెల్ఫేర్ సొసైటీ హన్మకొండ నిర్వహించిన మిలాడ్ బ్లడ్ డొనేషన్ క్యాంప్







**వరంగల్– ఆగస్టు 29. (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ అంజుమ్ హైదర్ వెల్ఫేర్ సొసైటీ హన్మకొండ నిర్వహించిన మిలాద్ బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించింది. సొసైటీ ప్రెసిడెంట్, హజ్రత్ ఉమర్ అలీ షా అల్ –మారిఫ్ సిద్దిక్ పాషా, హజ్రత్ అబ్దుల్ నబీ షా, పర్యవేక్షణలో హన్మకొండ, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మిస్టర్ ఎం. శివ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రక్తదానం పేదవారి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. అందువల్ల, అవసరమైనవారికి సహాయం చేయడానికి యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొవలని పిలుపునిచ్చారు. . ఈ సందర్భంగా హజ్రత్ ఒమర్ అలీ షా అలియాస్ సిద్దిక్ పాషా మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం,లాగె ఈ సంవత్సరం , మీలాద్ దున్ నబి– పూనస్కరించి రక్తదాన శిబిరం నిర్వహించబడిందని అన్నారు. . ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువకులు వారి రక్తాన్ని దానం చేశారని ఆయన అన్నారు. రక్తదాతలకు అవసరమైన పండు వారికి ఇవ్వబడింది. దాతల నుండి రక్తం తిల్సిమియా మరియు క్యాన్సర్ రోగులకు సరఫరా చేయబడుతుందని చెప్పారు. రక్తపాతాలన్నింటినీ మిస్టర్ సిద్దిక్ పాషా సర్టిఫికెట్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మిస్టర్ అన్వర్ షా ఖాద్రి హఫీజ్ నయీముద్దీన్ మొహమ్మద్ షౌకత్ అలీ, మొహమ్మద్ సజిద్ సాజిద్ సాజిద్ పాషా, ఇతర యువకులు పాల్గొన్నారు. డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్ కాకుండా, సయ్యద్ సయీదుద్దీన్ సిరాజ్ మిస్టర్ మజార్ ఫారూక్వి మొహమ్మద్ ఖలీద్ –ఇ –ఇ –సీ హమీదుద్దిన్ హుస్సేని మరియు ఇతరులు ఈ సందర్భంగా హాజరయ్యారు.

# సాంబయ్య పార్థదేహానికి పూలమాల వేసిన సేవాదళ్ నేత బొచ్చు చందర్



**హనుమకొండ, ఆగస్టు 29. (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పిఎసిఎస్ మాజీ ఛైర్మెన్, డిసిసిబి డైరెక్టర్ పూజారి సాంబయ్య గౌడ్ మరణించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడుగా, బీసీ హక్కుల నేత, గౌడ్ సంఘం నేత పూజారి సాంబయ్య గౌడ్ అకాల మరణం చెందగా వారి పార్థివదేహానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు చైర్మన్ గా ఉన్న కాలంలో రైతులకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, రంజాన్ అలీ, ఎస్టీ సెల్ పరకాల నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, రిటైర్ కో ఆపరేటివ్ అధికారి శంషుద్దీన్, మాజీ వార్డ్ మెంబర్ లక్కం వసంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాకాలనీ ఉత్సవ కమిటీకి 10వేలు ఆర్థిక సహాయం



**ఖానాపురం, ఆగష్టు 29, (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివాసి ఆడబిడ్డ చేర్ప సమ్మక్క భర్త చేర్ప నారాయణ ఇందిరా కాలనీ వినాయక ఉత్సవ కమిటీ అశోక్ నగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ప్రత్యేక పూజల నిర్వహించి, కమిటీ సభ్యులకు 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్బంగా సమ్మక్క కమిటీ సభ్యులకు గణపతి నవరాత్రులు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించాలని సుచించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు దుస్స కుమారస్వామి మరియు కమిటీ సభ్యులు చేర్ప సమ్మక్కని శాలువాతో సన్మానించి తీర్ద ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుస్స కుమార స్వామి,చెన్నూరి సారంగపాణి, దుర్గం సతీష్, జాడి వెంకటేష్, గడ్డం పృథ్వీరాజ్, గాంధర్ల సమ్మయ్య,దుస్స సందీప్,జాడి శ్రీను,మరియు చెన్నూరి అంజి తదితరులు పాల్గొనడం జరిగింది

## నారాయణపూర్ రిజర్వాయర్ కట్టిన పరిశీలించిన అధికారులు



**గంగాధర ఆగస్టు 29(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల గంగాధర మండలంలో ని లక్ష్మీదేవిపల్లి బ్రిడ్జి మరియు నారాయణపూర్ రిజర్వాయర్ కట్టను చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, స్థానిక ఎస్సై వంశీకృష్ణ, ఎమ్మార్వో రజిత ,ఎంపీడీవో రాము అధికారులు అందరూ కలిసి పరిశీలించడం జరిగింది.

## అడగగానే స్పందించిన కేంద్ర హొమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**గంగాధర ఆగస్టు 29(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదన్న నియోజకవర్గం గంగాధరలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి గౌరవ కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ నిధుల సహకారంతో,చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలం హిందూపూర్ (ఇస్లాంపూర్) గ్రామంలో ప్రజల అవ సరాల నిమిత్తము మంచి నీటి కోసం బొర్ వేయడం జరిగి ంది. గ్రామంలో త్రాగనీటి సమస్యను గ్రామ ప్రజలు కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, అడిగిన 24 గంటల సమయంలో, బండి సంజయకుమార్ సహకారంతో, గ్రామంలో మంచి నీటి బొర్ వేయడం జరిగింది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ చల్లూరు పంచాయతీ కార్యదర్శి...



**హుజూరాబాద్,ఆగస్టు29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం, చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఇంటి నెంబర్ కోసం ఒక వ్యక్తిని ఇరువై వెల రూపయలు (రూ. 20,000) లంచం అడిగినట్లు ఆరోపణలు రావడంతో, బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.డీఎస్పీ విజయకుమార్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, నాగరాజు లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు. ఆయన అరెస్ట్ విషయం తెలియగానే గ్రామస్తులు టపాసులు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే 1064 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డీఎస్పీ విజయకుమార్ తెలిపారు. నాగరాజు గతంలో మంజూరు చేసిన పర్మిషన్లపైనా విచారణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## విద్యార్థులు మంచి క్రీడల్లో రాణించాలి





**చిట్యాల, ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాల (మోడల్ స్కూల్లో )భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుట్టినరోజు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ మాట్లాడుతూ ధ్యాన్చంద్ పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం గా జరుపుకుంటున్నాం భారత గర్వించదగ్గ క్రీడాకారుడు ధ్యాన్చందని అతని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులైన మీరు మంచి క్రీడాలో రాణించాలని క్రీడలు ఆడడం వలన మానసిక ఉల్లాసము శారీరక దృఢత్వం స్నేహభావమువంటి లక్షణాలు విద్యార్థిని విద్యార్థులలో కలుస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు


# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ



**గంగాధర ఆగస్టు 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో గంగాధర మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అవసరమైతే తప్ప రోడ్డు ప్రయాణాలు చేయవద్దు మరియు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే రోడ్లు, వంతెనలు మీదుగా ప్రయాణించవద్దు. తెగిపడిన విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు , ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండండి వాటిని తాకవద్దు.ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి లేదా పోలీసులకి సమాచారం తెలియజేయండి.ఎత్తయిన ప్రదేశాల్లో ఫోన్లో మాట్లాడడం, చెట్ల కింద ఉండడం లాంటివి చేయకండి. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దు. చేపలు పట్టడానికి కానీ ఇతర అవసరాల కోసం కానీ చెరువులు, బావులు,కుంటలు,కాలువలు వద్దకు వెళ్లరాదు.రైతులు వ్యవసాయ పనుల కోసం బావులు, పొలాల్లోకి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, వినాయక మండపాల దగ్గర కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలి,ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలానీ ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే డయల్ 100 చేసి పోలీసుల కి సమాచారం ఇవ్వాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలియజేయడం జరిగింది.

# విజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ...





**కరీంనగర్,ఆగస్టు29(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోనివిజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజ్ఞాన రాజా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు కన్నుల పండుగగా నిర్వహించడానికి తగిన కార్యచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమస్త భక్తులకు కనువిందు చేసే విధంగా వినాయక మంటప నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , అలాగే నవరాత్రి సందర్భంగా వివిధ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. శుక్రవారం కుంకుమ పూజ, శనివారం రోజున మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం , సోమవారం రోజున హోమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని శ్రీ వినాయకుని ఆశీస్సులు పొందగలరని నిర్వాహకులు కోరారు.

# కరీంనగర్ మున్సిపల్ పరిధిలో నాన్ రెసిడెన్స్ ఓట్లను తొలగించాలి

**ఇతర రాష్ట్రాల వాళ్లు రెండు మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నారు**

**బోగస్ ఓట్ల ఏరివేతకు ఎన్నికల కమిషన్ పకడ్బందీ చర్యలు చేపట్టాలి**

**ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల కమిషన్ రూపొందించిన ఎన్నికల జాబితాలో జనాలు తక్కువగా, ఓటర్లు ఎక్కువగా ఉన్నారని ఇది ఎవరిలోపమని ఓటరు జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి తక్షణమే సరిదిద్దాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితాపై, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల సమీక్ష సమావేశానికి ఎంఐఎం పార్టీ పక్షాన గులాం అహ్మద్, బర్కత్ అలీ కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వచ్చిన వారి ఓట్లను గుర్తించి, దేశంలో ఒకే చోట ఒక ఎన్నికకు ఒకేసారి ఓటు వేసేలా అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ కు తద్వారా బోగస్ ఓట్ల ఏరివేత సాధ్యమవుతుందన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారు అసెంబ్లీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలో ఓటు వేస్తూ.. వారి సొంత రాష్ట్రాల్లో అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు అక్కడ సైతం ఓట్లు వేస్తున్నారని, ఇలాంటి డబుల్ ఓటింగ్ విధానం జరగకుండా నిరోధించాలన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల జాబితాలో సుమారు 40వేల ఓట్లు గ్రామపంచాయతీల్లో నివసిస్తున్న వారి ఓట్లు, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారి ఓట్లు కలిగి ఉన్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కరీంనగర్ మున్సిపల్ పరిధిలోని డివిజన్లో ఎంతమంది ఉన్నారు ఎన్ని ఓట్లు ఎక్కువగా ఉన్నాయి వాటిని జల్లెడ పట్టి బిఎల్వోలు గుర్తించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. గ్రామ, డివిజన్ స్థాయి స్థానికులతో విచారణ జరిపి లేదా వివిధ పార్టీల నాయకులు లేదా కుల సంఘాల ప్రతినిధుల సహాయంతో వివరాలు తెలుసుకొని చనిపోయిన వారి ఓట్లను తొలగించాలన్నారు. బ్రతికి ఉన్న వారి ఓట్లు గల్లంత కాకుండా ఎన్నికల కమిషన్ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని చెప్పారు ఒక డివిజన్ పరిధిలోని ఒక ఇంటిలో వారి ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రంలో పరిధిలో ఉండేట్లు జాగ్రత్తలు తీసుకోవాలని, రెండు కేంద్రాల్లో ఓట్లు ఉండడంతో ఓటు వేసే బాధ్యత తగ్గి పోలింగ్ శాతం తగ్గడానికి కూడా కారణమవుతుందన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటన విజయవంతం చేయండి




**గంగాధర ఆగస్టు 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండిలో ఈరోజుచొప్పదండి బీజేపీ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్. సెప్టెంబర్ మూడవ తేదీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు గారు కరీంనగర్ పర్యటిస్తున్న సందర్భంగా చొప్పదండి కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి రూరల్ మండలం బిజెపి పార్టీ ఇన్చార్జి మాజీ కార్పొరేటర్కొలగాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్ సింగిల్ విండో డైరెక్టర్ చైర్మన్ వరకు ప్రతి స్థాయిలో బీజేపీ కార్యకర్తలు విజయం సాధించి ప్రాతినిధ్యం వహించాలని ప్రజలకు నరేంద్ర మోడీ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేరవేయడంలో ముందుండాలని ఇందుకు తగ్గ విధంగా సమయత్తం కావాలని కోరారు.టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సింహభాగం జడ్పిచైర్మన్లు , ఎంపీపీలను గెలుచుకోబోతున్నదని ఆయన జోష్యం చెప్పారు.చొప్పదండిలో గతంలో స్థానిక ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించడమే కాకుండా కార్యకర్తలు ప్రజలకు అనేక పనుల్లో చేదోడు వాదోడుగా ఉన్నారని, ఇదే స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగించి మండల పరిషత్ జిల్లా పరిషత్ సర్పంచి స్థానాలని కైవసం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ ఫోరం మండల మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి,తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...




**కరీంనగర్,ఆగస్టు29(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు చదువుతో పాట పలు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే ఉపయోగమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని కలుగజేస్తాయని తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆర్మీలో సేవ చేసిన అనంతరం అయన ప్రత్యేక శ్రద్ధతో హాకీలో గోల్డ్ మెడల్ సాధించారని గుర్తు చేశారు. శ్రద్ధ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలలో అనుభవజ్ఞులైన కోచ్ ల సహకారంతో భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలకు ప్రత్యేకంగా నిధులు వెచ్చించి ఎన్నో సదుపాయాలు, సౌకర్యాలు కల్పించామని అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల అత్యుత్తమ కోచింగ్ అందిస్తోందని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ రావు, హార్మెధర్ సింగ్ ,గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నగర శాఖ అధ్యక్షులు రమేష్ భరద్వాజ్ ,కార్యదర్శి వెలిచాల సుమంతరావు, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కోట రామస్వామి ,శంకరయ్య, శ్రీనివాస్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వేణు గోపాల్, హెచ్ఎం. శ్రీనివాస్, హాకి అసోసియేషన్ సెక్రెటరీ తారిక్ అలీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్యారమ్స్‌లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మంగలి నీలకంఠ.

**● నీలకంఠను అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణానికి చెందిన విద్యార్థి మంగలి నీలకంఠ క్యారమ్స్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల సాయి పబ్లిక్ స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న నీలకంఠ ఇటీవల హైదరాబాదులోని హబ్సిగూడ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన CICSE గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2025 రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో క్యారమ్స్ అండర్ 17 విభాగంలో నీలకంఠ ప్రథమ స్థానం సాధించారని కోచ్ రమేష్ తెలిపారు. త్వరలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీల్లో నీలకంఠ తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. **నీలకంఠను అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్..** జాతీయస్థాయి క్రీడా పోటీలకు పటాన్చెరు పట్టణానికి చెందిన నీలకంఠ ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో జరిగే పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్రీడాకారుడు నీలకంఠతో పాటు అతని తండ్రి మంగలి వినోద్, కోచ్ రమేష్ లను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, హరి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి....

**● తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**



**తిమ్మాపూర్,ఆగస్టు29(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మహాత్మా నగర్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ లకు నిధులు కేటాయించలడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ లల్లో నిధులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, గ్రామాల్లో రోడ్ల నిర్మాణంతో పాటుగా ఇండ్ల నిర్మాణం లో కూడా నిధులు కేటాయించేది ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్రప్రభుత్వమే నని తెలిపారు.తిమ్మాపూర్ మండలం లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.అధికార వ్యవస్థ నిర్వీర్యం అయిందని అన్నారు.రైతులకు యూరియా అందించడం లో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. ప్రొద్దంతా వరుసలో నిలబడ్డాగానీ ఒక్కరికి రెండు కంటే యూరియా అందివ్వలేనందుకు కాంగ్రెస్ నాయకులు సిగ్గుపడాలని ఆరోపించారు.పాఠశాల ల్లో సంఖ్య ను పెంచే ఉద్దేశ్యతో మండలంలోని 11 జడ్పి పాఠశాలల్లో ఎస్సీస్సి చదువుతున్న 678 మంది విద్యార్థిని, విద్యార్థులకు సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు మండల శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. సెప్టెంబర్ 3 న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి తప్పనిసరిగా ఆపేక్షితులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ప్రభారీ నరహరి లక్ష్మారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ ఎంపిటీసి ఎడ్ల జోగిరెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,తమ్మనవేణి ఉపాధ్యక్షులు రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదయ్య యాదవ్,పడాల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి,దుర్సెట్టి అజయ్, ప్రేంచంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చైతన్య మండల సమాఖ్య అధ్వర్యంలో "స్నేహ" కార్యక్రమం

**● ఎంపీడీఓ సునీల్ రాజు, ఎస్ఐ, రఘుపతి**

**● ఏపిఎం రమాదేవి, సమాఖ్య సంఘం అధ్యక్షురాలు ప్రభావతి**




**ఖానాపూరం, ఆగష్టు 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండల పరిధిలో సీఈఓ ఆదేశాల మేరకు మండల సమాఖ్య అధ్యక్షురాలు తుడి ప్రబావతి ఆధ్యర్యంలో స్నేహ ప్రోగ్రాం కింద అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఏపీఎం రమాదేవి మాట్లాడుతూ స్నేహ ప్రోగ్రాం ద్వారా గ్రామా స్తాయిలో 15 సం, రాలు నుండి 18సం ,, బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేయాలనీ చెప్పడం జరిగింది. దాని ద్వార గ్రామస్థాయిలో మంచి మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం, విద్య, బాల్యవివాహాల నివారణ వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఎస్సై రఘుపతి మాట్లాడుతూ మేము కూడా విలేజ్ లెవెల్ కన్వర్జేన్సీ మీటింగ్ లో పాల్గొనని తగిన సూచనలు తెలియజేయడం జరుగుతుంది.మరియు సంఘంలో ఏమైనా సమస్యలు ఉంటె మా దృష్టికి తీసుకొని వస్తే మేము కూడా హెల్ప్ చేస్తామని తెలియజేస్తారు. ఎంపీడీవో సునీల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బాలికల శ్రేయస్సు కోసం అందరూ కలసి కృషి చేయాలని, విలేజ్ లెవెల్ మీటింగ్ లో పంచాయితి కార్యదర్శులు పాల్గొంటారని తెలియజేసారు. ఈ సమావేశంలో మండల సమైక్య సిబ్బంది అకౌంటెంట్ బొమ్మగాని సంధ్యారాణి, ఆపరేటర్ ఏరుకొండ శ్రీను అటెండర్ స్వరూప, వివోఎ లు చూడి సునీత, హంసరానీ,ఏఎన్ఎం సునీత,అంగన్వాడీ టీచర్లు నాగమణి,సుజాత ఆశ వర్కర్ సునీత లేడి కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

**ఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు అందించాలి**

**గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ఆగస్టు-29 (పిసిడబ్ల్యూన్యూస్) :** సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# తను చదివిన పాఠశాలకే ముఖ్య అతిథిగా హాజరైన పూర్వ విద్యార్థి

**● హెూప్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కృష్ణమూర్తి తలారి**







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా లోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఇటీవల ఏర్పాటు చేసిన హెూప్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కృష్ణమూర్తి తలారి తాను చదివిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, హత్నూర లో ఏర్పాటు చేసిన సి పీ ఆర్ పై అవగాహన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కృష్ణమూర్తి తలారి. ఈ సందర్భంగా విద్యార్థులకు సి పి ఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో సంభాషిస్తూ తనకు ఆ గురుకుల పాఠశాల, కళాశాలతో ఉన్న అనుబంధాన్ని, గత స్మృతులను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ,వారు గొప్పగా ఎదగడానికి కావలసిన లక్షణాలు ఎలా ఉండాలనే విషయాన్ని భర్తృహరి నీతి శతకాన్ని తెలుగులో ఏనుగు లక్ష్మణ కవి అనువదించి రాసిన "ఆరంభింపరు నీచ మానవులు"అనే పద్య అర్థాన్ని వివరిస్తూ అధములు అసలు ఏ పనిని ప్రారంభించరని, మధ్యములు ప్రారంభించిన పనిని చిన్న చిన్న కష్టాలకే మధ్యలో వదిలేస్తారని, ధీరులు మాత్రం తాము ప్రారంభించిన పనిని ఎన్ని కష్ట,నష్టాలొచ్చిన వెనుకడుగు వేయకుండా సాధించి తీరుతారని, మీరు కూడా ధీరులవలె అనుకున్న పనిని సాధించే వరకు వదలకూడదని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం, కార్పొరేటర్ మెట్టు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోటి రూపాయల అంచనా వ్యయంతో గౌతమ్ నగర్ కాలనీలో నిర్మించనున్న నూతన కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతం నగర్ కాలనీలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన కమ్యూనిటీ భవన నిర్మాణానికి శుక్రవారం నాడు పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం గౌతం నగర్ కాలనీవాసి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్ రాజు తీవ్ర మైన జ్వరంతో బాధపడుతున్నారని తెలుసుకొని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కార్ రాజు గృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నగరంలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర జ్వరాలు అధికంగా ప్రబలుతున్నాయని అశ్రద్ధ చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరమున్న తనకు తెలియపరచాలని కార్పొరేటర్ కార్ రాజు కుటుంబాన్ని కోరడం జరిగింది.

# స్వామి వివేకానంద హై స్కూల్ జిన్నారంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**విద్యార్థిని విద్యార్థులు అమ్మలాంటి కమ్మనైన మాతృభాషను గౌరవించాలి**

**పట్లోళ్ల కరుణా సాగర్ రెడ్డి. వ్యవస్థాపక చైర్మన్ స్వామి వివేకానంద హై స్కూల్ జిన్నారం**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం పట్టణంలో స్వామి వివేకానంద హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. స్కూల్లోని ప్రత్యేక అసెంబ్లీ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు భాషా ప్రాముఖ్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి స్వామి వివేకానంద హై స్కూల్ వ్యవస్థాపక చైర్మన్ పట్లోళ్లకరుణసాగర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయన్న హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు తెలుగు భాష మన సంస్కృతికి అద్దం అని, అమ్మలాంటి కమ్మనైన మాతృభాషను గౌరవించాలని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మనం చదువుకునే చదువులు వివిధ భాషల్లో ఉన్నటువంటి సారాంశాన్ని అర్థం చేసుకోవాలంటే మన తెలుగు మాతృభాష ప్రాముఖ్యత గొప్పది అని, తెలుగు భాష ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పడం కోసం అహర్నిశలు కవులు కళాకారులు చేసిన కృషి సమాజంలో నేటికీ స్ఫూర్తి నిస్తున్నాయి అన్నారు, భారతదేశం గర్వపడే సామాజిక స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తి ప్రదాతలను మనం స్మరించుకుంటూ ఆ మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు విద్యార్థులు అంకితభావంతో లక్ష సాధన తో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి కన్న తల్లిదండ్రుల గురువుల ఆకాంక్షను నెరవేరుస్తూ కీర్తిని సాధించాలన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు "కవిత్రయం" పాత్రలను ప్రదర్శించి చప్పట్లు అందుకున్నారు. గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఆయన చేసిన భాషా సేవలను స్మరించారు. ఆధునిక కవిత్వ ప్రేరణగా నిలిచిన శ్రీ శ్రీ పాత్రను కూడా విద్యార్థులు ఆవిష్కరించారు.ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులను సత్కరించారు. తెలుగు బోధనలో వారి కృషి అమూల్యమని, భాషా గౌరవాన్ని నిలబెట్టడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని పాఠశాల వ్యవస్థాపక ప్రధానోపాధ్యాయులు వారిని అభినందించారు.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని భాషను పరిరక్షించే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# పటాన్చెరు డివిజన్ పరిధిలోని కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్

**● కాలనీలలో డ్రైనేజీ సమస్యల పరిశీలన**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో డ్రైనేజీ సమస్యలను పరిశీలించేందుకు శుక్రవారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ DGM శివకృష్ణ, HMWSSB మేనేజర్ అరుణ్ కుమార్ లతో కలసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని శాంతినగర్ నగర్ కాలనీ,శ్రీ నగర్ కాలనీలలో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను పరిశీలించడం జరిగింది.కాలనీలో పలు చోట్ల వర్షాలకు చెత్తా,చెదారం డ్రైనేజీ లైనులో పేరుకుపోయి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని వెంటనే GHMC సిబ్బందిని పురమాయించి తొలగించాలని కార్పొరేటర్ అధికారులను కోరడం జరిగింది

# సాక్షి రిపోర్టర్ వీరేందర్‌ను పరామర్శించిన మఠం బిక్షపతి స్వామి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండల కేంద్రంలో, అల్లాదుర్గ్ మండలం సాక్షి రిపోర్టర్ వీరేందర్ తండ్రి, స్వాతంత్ర సమరయోధుడు మజ్జిగ ఈశ్వరయ్య ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని, శుక్రవారం వారి నివాసానికి స్థానిక నాయకులతో కలిసి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి స్వామి. అధైర్యపడవద్దని, అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించిన మఠం బిక్షపతి స్వామి. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు లతీఫ్, కాజిమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగిన పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు





**నర్సంపేట, ఆగష్టు 28(పిసిడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నుండి పాఖాల వెళ్లే రోడ్డు, అయోధ్య నగర్, అశోక్ నగర్ మీదిగా (మొయిన్ రోడ్ ) ఆర్ అండ్ బి రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడి చాలా ప్రమాదాలు జరుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. పాకాల వైపు వెళుతున్న పర్యాటకులు మరియు ప్రయాణికులు మాట్లాడుతూ రోడ్డుపై ఎక్కడ చూసినా గుంతలు గుంతలు గా ఉండి నీళ్లు నిలువ ఉండి రోడ్ అంతా కూడా చాలా ప్రమాదకరంగా మారింది కనీసం ప్రభుత్వ అధికారులు కానీ, ప్రభుత్వం కానీ పట్టించుకోవడంలేదని, అటు వెళ్తున్న ప్రయాణికులు మరియు స్థానికులు పిసిడబ్ల్యూ న్యూస్ రిపోర్టర్ తో తెలిపారు. సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. లేనియెడల ,ఏ ప్రయాణికులకు ప్రమాదం జరిగిన పూర్తి బాధ్యత ఆర్ అండ్ బి అధికారులదే అని పలువురు ప్రయాణికులు తెలిపారు.

# పంది వాగుపై బ్రిడ్జిని నిర్మించండి

**• చొప్పదండి మండలంలో శిథిలమైన తారు రోడ్లను పునర్ నిర్మించాలి • సాగునీటి సమస్యలు తీర్చాలి • బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



**గంగాధర ఆగస్టు 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండలంలోని స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి మండల తహసిల్దార్ శ్రీ నవీన్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించారు. చొప్పదండి మండలంలోని ఏకైక వాగు పంది వాగు కొద్దిపాటి వర్షానికి ఉప్పొంగుతూ ఆర్నకొండ మీదుగా మండలంలోని వివిధ గ్రామాలైన రాగంపేట రేవెల్లి, పెద్ద కుర్మపల్లి దేశాయిపేట తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోవడంతో పాటు ప్రయాణీకులు ప్రమాదానికి గురై మృత్యువాత పడే అవకాశం ఉందని తక్షణం పంది వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.మండలంలోని అర్నకొండ నుండి మల్యాల వెళ్లే రోడ్డు, రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి, పునర్ నిర్మించాలని భూపాలపట్నం-వెదురుగట్టు , చొప్పదండి - మంగళపల్లి , రుక్మాపూర్ నుంచి చాకుంట వయా ఫకీర్ పేట , చాకుంటా నుంచి వెదురుఘట్ట, సమ్మక్క పల్లి నుండి ఆర్నకొండ రోడ్డు నిర్మించాలని కోరారు. అదేవిధంగా వరద కాలువ నుంచి చొప్పదండి మండలంలోని మెట్ట ప్రాంతాలైన గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్య పల్లి చిట్యాలపల్లి మంగళపల్లి తదితర గ్రామాలకు కాలువల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని , రేవేల్లి రాగంపేట మినీ ట్యాంక్ బండ్ రిపేరు చేయడమే కాకుండా, ఎల్లంపల్లి నీటితో రెవెల్లి రాగంపేట కుంటలు చెరువు లకు షష్ట నీటి సౌకర్యం కల్పించాలని వివిధ గ్రామాలలోని కాలువలను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అర్నకొండ మరియు చొప్పదండి గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని లబ్ధిదారులు వర్షాలకు గుడు లేక నానా కష్టాలు పడుతున్నారని డబల్ బెడ్ రూములు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పూర్తిగా అడగంటి వర్షాలకు డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని నివారణ చర్యలు చేపట్టేలా పంచాయతీ అధికారులను ఆదేశించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి,తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం



**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** శారీరక, మానసిక దృఢత్వా నికి క్రీడలు ఎంతో దోహద పడుతాయని కౌటిల్య ద స్కూల్ కరెస్పాండెంట్ అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ పట్టణంలోని 58వ డివిజన్ లోని వికాస్ నగర్ లో గల కౌటిల్య ద స్కూల్ లో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థు లకు కబడ్డీ,ఖో-ఖో,చెస్ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లు, సర్టిఫికెట్లు అందజే శారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి, ఒత్తిడిని తగ్గించడానికి, జట్టు కృషి, క్రమశిక్షణ, సహకారం వంటి విలువలను పెంపొందించు కోవడానికి ముఖ్యమైనవి అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ వర్మ, ప్రిన్సిపల్ శాలిని, అంజలి, అనిత, పిఈటి టీచర్ తేజస్విని, సంతోష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# కురవిలో పట్టుబడిన నకిలీ పాస్ పుస్తకాల ముఠా....

**నకిలీ పాస్ పుస్తకాలతో బ్యాంక్‌లకు కుచ్చుటోపి...!!**

**పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు...**

**ముగ్గురు అరెస్ట్..!! మరికొందరిపైన అనుమానాలు..??!!**

**కొందరు బ్యాంకు ఉద్యోగుల ప్రమేయం కూడా ఉందంటూ ఆరోపణలు..??**

**కురవి యూనియన్ బ్యాంక్ లో ఒక్కటి కాదు..., పదుల సంఖ్యలో నకిలీలోన్ లు ఉండి ఉండవచ్చు గుసగుసలు..??!!**

**ఆనవాళ్లు దొరికిన అన్ని బ్యాంకుల పైన సమగ్రవిచారణ జరపాలని, తీగలాగి.., బాగోతం బట్టబయలు చేయాలంటున్న ప్రజలు..**







**కురవి ఆగస్టు29(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పాస్ పుస్తకాలతో లోన్ లు కాజేస్తూ బ్యాంకులకు కుచ్చుటోపి పెడుతున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. తీగలాగితే మరింత అవినీతి డొంక కదులుతుందని, అరెస్ట్ అయిన ముగ్గురే కాకుండా మరికొందరు పాత్రధారులు, సూత్రదారులు బయటకు వస్తారంటున్నారు.ప్రజలు కురవి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ..అక్రమవ్యవహారానికి సంబంధించిన వివరాలను మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు వెల్లడించారు. **అరెస్ట్ అయిన వారి వివరాలు...** ఎ1. మూడ్ బాలాజీ S/o రాజు, వయస్సు: 35 సంవత్సరాలు, కులం: ST లంబాడా, Occ:: వ్యవసాయం, R/o మచ్చ్యాతండా, కురవి 7897553300.ఎ2. బానోత్ హరికిషన్ S/o చంద్రు, వయస్సు: 45 సంవత్సరాలు, కులం: ST లంబాడా, Occ: వ్యవసాయం, R/o కన్నతండా, అమనగల్, మహబూబాబాద్ ఎ3.బానోత్ వర్జన్ S/o దేవిసింగ్, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: ST లంబాడ, Occ: వ్యవసాయం, R/o ఓట్లాపురం గ్రామం, జాఫర్ ఘడ్ మండలం,, 7989102257. లోన్ కోసం బ్యాంక్ ల దగ్గరికి వెలితే కనీసం పట్టించుకోకుండా, సవాలక్ష కొర్రీలతో రాచిరంపాన పెట్టే బ్యాంకు సిబ్బంది తీరుతో విసిగి వేసారిపోయి ఇంక తమకు లోన్ రాదు, అంతో ఇంతో ఖర్చయినా సరే లోన్ ఇప్పించే వారుంటే బాగుండు అనే పరిస్థితి లో ఉన్నవారిని టార్గెట్ చేసుకున్న పై ముగ్గురు నిందితులు మరికొందరి సహకారంతో నకిలీ పాస్ పుస్తకాల దందాకు తెరతీశారు. వీరు ముగ్గురు కలిసి కురవి మండలంలో కొంతమంది రైతులను మభ్యపెట్టి మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తాం అని దానికి ఖర్చు అవుతుంది అని చెప్పి, వారు ఒక్కో పాస్ బుక్ కి రూ.10,000 వసూళ్లు చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారు. వ్యవహారం అంతా వాళ్లే చూసుకునే ఒప్పందంతో నకిలీ పాస్ పుస్తకాల ద్వారా కురవి మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో ఒకరికి,డోర్నకల్ యూనియన్ బ్యాంకు లో ఆరుగురికి, మహబూబాబాద్ యూనియన్ బ్యాంకులో ఒకరికి, మహబూబాబాద్ కెనరా బ్యాంకులో ముగ్గురికి ఇలా లోన్ లు గా రూ.16,90,000/- విలువ గల లోన్ లు ఇప్పించారు.సదరు నిందితులు మరల కురవి యూనియన్ బ్యాంక్ లో మరికొంతమందికి అక్రమపద్ధతిలో లోన్ లు ఇప్పించాలనే ఆలోచనతో కురవి మండల కేంద్రానికి కి వచ్చారు. మరికొంతమంది వ్యక్తులవి నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి, వీటికి నకిలీ 1బి, ఈసి లు తయారు చేసే పనిలో ఉండగా పోలీసులు వీరిని పెట్టుకున్నారని డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు.వీరిని అరెస్ట్ చేయకపోతే సుమారు ఒక కోటి రూపాయల వరకు బ్యాంక్ వాళ్ళు రుణాలు ఇచ్చేవాళ్ళని డిఎస్పీ తిరుపతిరావు అన్నారు.ఈ.ముఠాకు చెందిన మరికొంత మంది పరారీలో లో వున్నారని, ఈ రకంగా ఏ ఏ బ్యాంక్ ల నుండి ఎవరెవరు ఎంతెంత రుణాలు తీసుకున్నారో విచారణ జరుపుతామన్నారు.ఎవరినీ ఉపేక్షించేది లేదని, ఇంకా ఈ అక్రమ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉందో కూడా తేలుస్తామని, ఎవరెవరు ఇలా లోన్ తీసుకున్నారో వారిని కూడా అరెస్ట్ చేస్తామని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు.వారి ముగ్గురి వద్దనుంచి 23 నకిలీ పాస్ పుస్తకాలు, ఒక లాప్ టాప్, ఒక కంప్యూటర్, రెండు ప్రింటర్ లు, మూడు సెల్ ఫోన్ లు సీజ్ చేసినట్లు డిఎస్పీ తిరుపతిరావు.తెలిపారు.ఇదిలా ఉండగా కురవి యూనియన్ బ్యాంక్ లో ఒక కేసే వెలుగుచూసిందని, తీగలాగితే పదుల సంఖ్యలో నకిలీలలు, లక్షలాది రూపాయల అక్రమలోన్ ల పంపిణీ బయటపడుతుందని పులువురు గుసగుసలాడుతున్నారు. ఈ.. వ్యవహారంలో బ్యాంక్ లకు చెందిన సిబ్బంది సహకారం కూడా ఉండి ఉంటుందని ప్రజలు అంటున్నారు.ఈ ముగ్గురితో వదిలేయకుండా అక్రమార్కుల గుట్టు పూర్తిగా రట్టు చేయాలని పోలీస్ శాఖను ప్రజలు కోరుతున్నారు.ఈ.విలేకరుల సమావేశంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్‌లు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి





**చిట్యాల, ఆగస్టు 29 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసి, వారిని పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియ చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పరామర్శించిన వారి వివరాలు. చిట్యాల మండల కేంద్రంలో ఆంధ్రప్రభ రిపోర్టర్ బుర్ర చక్రపాణి గారి తండ్రి కీ.శే రాజయ్య గారి కుటుంబ సభ్యులను.నైన్పాక గ్రామ వాస్తవ్యులు కట్టెకోల రాజు గారి నాయనమ్మ కీ.శే లక్ష్మీ గారి కుటుంబ సభ్యులను అదే విదంగా గొడుగు కుమార్ గారి మాతృమూర్తి కీ.శే అయిలు మల్లక్క మరియు రాయరాకుల రమేష్ గారి మాతృమూర్తి కీ.శే సమ్మక్క గారి కుటుంబ సభ్యులను లి వొడితల గ్రామ వాస్తవ్యులు, సీనియర్ నాయకులు రాసూరి మొగిళి గారి సతీమణి కీ.శే రాసూరి ప్రమీల గారి కుటుంబ సభ్యులను. పరామర్శించారు వారి వెంట చిట్యాల మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆది కర్మయోగి అభియాన్ పథకంపై సమీక్ష సమావేశం



**• ఆది కర్మ యోగి అభియాన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలి: అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు29(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఆది కర్మ యోగి అభియాన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు, శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, సంబంధిత విభాగాల అధికారులతో కలసి ఆయన ఆది కర్మయోగి అభియాన్ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (18) మండలాలు (92) గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకంలో భాగంగా ఆధార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, పీఎం జనరల్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి , యోజన రేషన్ కార్డు, సికిల్ సెల్ టెస్టులు రాయడం, చేయడం, వందరోజుల పని దినాలు, ముద్ర యోజన కింద లోన్స్, ఫారెస్ట్ రైట్ యాక్ట్, పైన విడుదలవారీగా అవగాహన కల్పించడం జరిగిందని, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్, ఎడ్యుకేషన్, ఉపాధి అవకాశాలు, ట్రైబల్, ఫారెస్ట్, డి ఆర్ డి ఏ, హెల్త్, మిషన్ భగీరథ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ద్వారా ప్లానింగ్, ఇంప్లిమెంటేషన్, మానిటరింగ్, చేస్తూ అన్ని విభాగాలు సమన్వయంతో మద్దతు ఇస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు, ప్రభుత్వాలు తెలిపిన ప్రకారం రాష్ట్రస్థాయి నుండి జిల్లా, బ్లాక్, గ్రామ స్థాయి వరకు పక్కాగా పథకం అమలు ప్రభుత్వ పథకాలను గిరిజన ప్రజల అభ్యున్నతికై అభివృద్ధికి ఏడు విభాగాలతో మాస్టర్ ట్రేనర్స్, బ్లాక్ ట్రేనర్స్, విలేజ్ మాస్టర్ ట్రైనర్స్ లతో ( 92 ) హ్యాబిటేషన్లలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశీ రామ్ నాయక్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిస్టిక్ సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి సోదరుని దశ దిన కర్మకు రాజకీయ,అధికారవర్గాల హాజరు...





**కరీంనగర్/అలుగునూర్,ఆగస్టు29(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రెండో సోదరుడు రాజేశం దశ దిన కర్మకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు, జిల్లాస్థాయి అధికారులు,పోలీసు అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.అలుగునూరులోని శ్రీలక్ష్మి నరసింహ గార్డెన్లో ఏర్పాటు చేసిన పెద్ద కర్మ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్సీ ధర్పల్లి రాజేశ్వరరావు తదితరులు రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే రాజేశం కు నివాళులు అర్పించిన వారిలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల రాజన్న జిల్లా కలెక్టర్ సంజీవ్ కుమార్ ఝా, సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ భగవతి గీతే, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ కుమార్, లక్ష్మీ కిరణ్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తానాజీ, నగర ఏసీపీ వెంకట రమణ, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, సిద్దిపేట రూరల్ ఏసిపి రవీందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మెన్నేని రోహిత్ రావు, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,స్టేట్ హౌసింగ్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా మాజీ చైర్మన్ జీవీ రామకృష్ణారావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతి ఊట్కూరి నరేందర్ రెడ్డి, ప్రముఖ గాయకుడు నల్గొండ గద్దర్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకుడు అంబటి జోజిరెడ్డి, టీడీపీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు పులికృష్ణ, మరి ఓదెల యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ లు కోరం రాజిరెడ్డి, జిల్లా ప్రభాకర్ రెడ్డి, అనంతగిరి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్ కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, తమ్మనవేని రమేష్ యాదవ్, బండి మల్లేశం, ఊట్కూరి వెంకటరమణ రెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్, రెడ్డి, డాక్టర్ పి.రాజశేఖర్ రెడ్డి, ధ్యావ శ్రీనివాసరెడ్డి, తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, వాల అంజుత్ రావు, కోండ్ర సురేష్ తదితరులు ఉన్నారు.

# పటాన్చెరు ప్రజల,కార్మికుల కల సాకారం చేసిన ఎమ్మెల్యే గూడెం






**● అతి త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం ● తుది దశకు చేరుకున్న పనులు ● లక్ష చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవనం ● 24 విభాగాల్లో అత్యవసర సేవలు, ఓ పి డి సేవలు ● కార్పోరేట్ ఆసుపత్రులను తలదన్నేలా వసతులు, నిర్వహణ ● పటాన్చెరు నియోజకవర్గానికి తలమానికం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ● త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం.. ● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** దశాబ్దాల కాలంగా కాలుష్యంతో సహజీవనం చేసి అంతు చిక్కని వ్యాధులు, అనారోగ్యాలతో ఇటు ఆర్థికంగా అటు ఆరోగ్యపరమైన సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు, కార్మికులకు సాంత్వన చేకూరుస్తూ 300 కోట్ల రూపాయలతో పటాన్చెరు పట్టణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆస్పత్రి అధికారులతో కలిసి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు ఆధునిక వసతులతో అత్యాధునిక వైద్య చికిత్సలతో,లక్ష చదరపు అడుగుల్లో మూడు అంతస్తుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడం జరిగిందని తెలిపారు. హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించేందుకు సలహాలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ నియంత్రణలో 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో వెలువడే కాలుష్యం మూలంగా వచ్చే వ్యాధులను గుర్తించి అందుకు అవసరమైన వైద్య విభాగాలను, నిపుణులైన వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. దీంతోపాటు ప్రధానంగా పారిశ్రామికవాడల్లో జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స విభాగాలు సైతం ఇందులో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు.

**ఆస్పత్రి నిర్మాణ వివరాలు..** గ్రౌండ్ ఫ్లోర్ తో కలిపి మూడు అంతస్తుల్లో ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంతో ఆసుపత్రి నిర్మాణం జరిగిందని తెలిపారు. **ఆస్పత్రిలో అందుబాటులో నిర్వహించే వైద్యుల సేవలు.** జనరల్ సర్జరీ,జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కార్డియాలజీ,ప్లాస్టిక్ సర్జరీ,సిటీ సర్జరీ,డెర్మటాలజీ, పల్మనాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ,పీడియాట్రిక్ అందుబాటులో ఉంటాయని అన్నారు. **అందుబాటులో ఉండే వార్డులు.** ఎస్ ఐ సి యు వార్డ్,డయాలసిస్ వర్డ్,కార్డియాక్ వార్డ్,ఎం ఐ సి యు వార్డ్,న్యూరో వార్డ్,కార్డియాక్ ఐసియు వార్డ్,ఎన్ఎస్ఐసీయూ వార్డ్,గైనకాలజీ వార్డు సర్జరీ వార్డ్,జనరల్ మెడిసిన్ వార్డులు అందుబాటులో ఉంటాయని అన్నారు. **ల్యాబ్ సేవలు వివరాలు**మైక్రో బయాలజీ ల్యాబ్,బయో కెమిస్ట్రీ ల్యాబ్,పథాలజీ ల్యాబ్,బ్లడ్ బ్యాంక్, క్యాత్ ల్యాబ్ వంటి ల్యాబ్ సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఆస్పత్రి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# హామీ ఇస్తే.... అండగా నిలవడమే తన నైజం అని నిరూపించిన ఎమ్మెల్యే గూడెం



**మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 60 లక్షల రూపాయల నష్టపరిహారం అందజేత.**

**కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్..**

**యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం..**

**కృతజ్ఞతలు తెలిపిన మృతుడి కుటుంబ సభ్యులు**

**ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలు పాటించాలి..**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** హామీ ఇస్తే అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచి వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించారు. గత నెల రోజుల క్రితం బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో కాంటాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక కార్మికులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్, పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి 65 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేలా ఒప్పించారు. అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. ఒప్పందానికి అనుగుణంగా పటాన్చెరు లోని క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు,కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇతర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులమీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు 60 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలను పాటిస్తూ కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్,కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం డబ్బుని మృతుని భార్యతో పాటు వారి పిల్లల పేర్లపై ఫిక్స్ డిపాజిట్లు చేసి వారి భవిష్యత్తుకు భరోసా అందిస్తున్నామని తెలిపారు.

# ప్రమాదాలకు నిలయంగా నాగారం, సుధనపల్లి రోడ్డు

**ప్రభుత్వాలు మారిన అభివృద్ధికి నోచుకోని దారులు**





**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రం లోని సుదన్ పల్లి నాగారం గ్రామాల మధ్యలో రోడ్డు అకాల వర్షాలకు గుంతల మాయమై ప్రమాద కరంగ మారింది. సుదనపల్లి గ్రామస్తులు నిత్యం ప్రయాణం చేసే రోడ్డు గుంతల మయంగ మారి ప్రయాణికులకు ఇబ్బందుల కు గురి చేస్తుందని గ్రామస్తు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలి అంటే ఏలాంటి ప్రమాదం జరుగుతోందో అనే భయంతో గ్రామస్తులు గురి అవుతున్నారు. మారేది ప్రభుత్వాలు మాత్రమేనని అభివృద్ది మాత్రం శూన్యం అని గ్రామస్తులు వాపోతున్నారు. మారేది ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు మాత్రమేనని అభివృద్ధి మాత్రం శూన్యం అని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు దీనిని గమనించి రోడ్డు వేయాలని కోరారు.

# విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**● కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర**

**● న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం**



**ఖమ్మం, ఆగస్టు 29(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర అన్నారు. ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కెజిబివి పాఠశాలలో శుక్రవారం భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా బండారు ఇందిరా మాట్లాడుతూ... జాతీయ క్రీడా దినోత్సవంను భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టిన రోజైన ఆగష్టు 29న జరుపుకుంటారన్నారు. ఈ దినోత్సవమును భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారన్నారు. ధ్యాన్ చంద్ తన జట్టుతో మూడు ఒలింపిక్ బంగారు పతకాలు సాధించి భారతదేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని కొనియాడారు. అందుకే ధ్యాన్ చంద్ భారత ప్రభుత్వంచే పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించబడ్డాడన్నారు. గొప్ప క్రీడాకారుడుగా పేరు తెచ్చుకున్న ధ్యాన్‌చంద్ గౌరవ సూచకంగా భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం అతని జయంతి రోజు ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవమును జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి రజిని, ఎండి సఫియా, యాస్మిన్, సుజాత, సుమలత, కవిత, పి స్వాతి, బి నిర్మల, డి నాగలక్ష్మి, కె సుకన్య, సిహెచ్ రాధా, జ్యోతి, ఉమాదేవి, రేణుక, పిఈటి పి సునీత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# మన మాతృ భాషను మర్చిపోవద్దు

**● మన మాతృ భాషను మర్చిపోతే అమ్మను మర్చి పోయినట్లె ...**





**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు తెలుగు భాషా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడు తూ అతి ప్రాచీన ద్రావిడ భాషల్లో అత్యంత ప్రధానమైన భాష మన తెలుగు భాష అని సుమారు 8 కోట్ల మందికి మాతృభాష అని ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ యానాం రాష్ట్రాల అధికార భాషగా ఉందని తెలిపినారు. దేశ భాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణ దేవరాయలు కాలం నుండి ఆదికవి నన్నయ పోతన నేటి ఆధునిక కవులైన దాశరథి కృష్ణమాచార్య డాక్టర్ సి.నారాయణరెడ్డి తెలుగు భాషకు అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని ప్రాధాన్యం కల్పించారని కానీ నేడు పాఠశాలలో ఆంగ్ల భాష మోజులో పడి అమ్మ భాష అయినా మన తెలుగు భాషకు ప్రాధాన్యం తగ్గించడం జరుగుతుందని దాని వలన మన తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితులు ఎదురవుతు న్నాయని అన్య భాషలు ఎన్ని నేర్చుకున్నా మన మాతృ భాషను మర్చిపోవద్దు. మన మాతృ భాషను మర్చిపోతే అమ్మను మర్చిపోయి నట్లేనని మన సంస్కృతి విలువలు సాంప్రదాయాలతో మంచి అనుబంధం మాతృ భాషతోనే ఏర్పడు తుందని తెలిపినారు కాబట్టి తెలుగు భాష కనుమరుగై పోకుండా కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపై ఉందన్నారు అందుకే మన పాఠశాలలో అనేక పర్యావరణ హిత విద్యా కార్యక్రమాలలో భాగంగా ఈ సంవత్సరము మన అమ్మ భాష అయినా తెలుగు భాషను పరిరక్షించ దానికి కృషి చేయడం జరుగు తుందని తెలిపినారు విద్యార్థులచే తెలుగు భాషను నేర్చుకుందాం తెలుగులోనే మాట్లాడుకుందాం అని ప్రతిజ్ఞ చేయించినారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు శతక పద్యాల పోటీ కవితలు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రోత్సహించడం జరుగు తుందని తెలిపినారు నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులతో వర్ణమాల అక్షరాలు ప్రదర్శించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీ నారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు రాధా కుమారి అచ్యుత్ రెడ్డి అరుణ సుచిత్ర సిహెచ్ సంధ్య జి సంధ్య ప్రవళిక సరిత దేవిక పాల్గొన్నారు.

# వికలాంగుల కొత్త పింఛన్ల విషయంలో మాటమర్చిన ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పండి

**- వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య**



**చిట్యాల ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వికలాంగులకు కొత్త పింఛన్లు మంజూరి చేస్తామని గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత మాట మరచిన వివిధ రాజకీయ పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలనీ వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా వికలాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయకుండా సైట్ బంద్ చేసి వారి జీవితాలతో చెరగట మాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తాగిన. బుద్ధి చెప్పాలన్నారు. అధికారులు తక్షణమే వికలాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని అన్నారు

# తెలంగాణ బీసీ ప్రజా సంఘం 2వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ బీసీ ప్రజా సంఘం 2 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ ఓ సిటీ లోని తెలంగాణ బీసీ ప్రజా సంఘం తాత్కాలిక కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయన భరత్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడ్డ తెలంగాణ బీసీ ప్రజా సంఘం రెండు సంవత్సరాలు విజయ వంతంగా పూర్తి చేసుకోవడం జరిగింది ఈ రెండవ సంవత్సరంలో అనేక బీసీ ఉద్యమాల్లో పాల్గొని ప్రతి ఒక్క బీసీ ఉద్యమానికి తన వంతు పాత్ర ఉంటుందని అన్నారు రానున్న రోజుల్లో బలమైన శక్తిగా అవతరించి బీసీలు అభివృద్ధికి పాటు పడదామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర నాయకులు వాసం సాంబయ్య, సురేష్, పాల రంజిత్ కుమార్, చిత్తారి రజిత సంజీవ్ కుమార్, గుడికందుల వీరేశం, మాదినేని మల్లేష్, రవి సాగర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తురాయి రజిని, వరంగల్ నగర అధ్యక్షులు గొగ్గుల సాంబయ్య, జిల్లా మహిళా నాయకులు పద్మ, సుజాత, శ్రీవిద్య, హరిత, కొప్పుల రవి. కిషన్, రాజు, బషీర్, మడి శెట్టి చందు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణంలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.



**కరీంనగర్,ఆగస్టు29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని టవర్ సర్కిల్, గంజి ప్రాంతాలతో పాటు పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్దకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్రంలో ఆ భగవంతుడు ఆశీస్సులతో ఈసారి సమృద్ధిగా మంచి వర్షాలు కురిసాయి.. ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు సంక్షేమం అభివృద్ధికి ఎలాంటి ఆటంకం లేకుండా జరగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూన్నా ..గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తగా వ్యవహరించాలి.. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

# టి.ఎస్.జే.యూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తడుక సుధాకర్



**చిట్యాల ఆగస్టు 29(పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ( ఎన్ యూ జే ఐ ) తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరిగా సినియర్ జర్నలిస్ట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా.చిట్యాల మండలం చల్లగారిగ.గ్రామానికి చెందిన తడుక సుధాకర్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించిన అధ్యక్షులు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి, సహకరించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి రవీందర్ ల కు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ ల సమస్యల పై రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# నేడు "డయల్ యువర్ డిపో మేనేజర్"

**• డిపో మేనేజర్ రాంప్రసాద్**



**పరకాల, ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు , విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా తేదీ 30.08.2025 రోజున మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమము నిర్వహించ బడును. కావున ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు సెల్ 9959226051 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధికి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరనీ మనవి.

# తహసీల్దార్ ఇంట అవినీతి పుట్ట

**• "ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంచలనం " • ఖిలావరంగల్ తహసీల్దారు నివాసాల్లో ఏసీబీ దాడులు • " ఆదాయానికి మించి ఉన్న ఆస్తులపై సోదాలు • రూ.5 కోట్ల విలువైన స్థిర, చరాస్తుల పత్రాలు స్వాధీనం • దాడులతో రెవెన్యూశాఖలో ఒక్కసారిగా కలకలం • " ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇతర అధికారుల గుండెల్లో రైళ్లు**



**హన్మకొండ ఆగస్టు 29 (పిసిడబ్ల్యు న్యూస్):** ఆదాయానికి మించి అక్రమాస్తుల కేసులో తహసీల్దార్ అక్రమాలు బయట పడ్డాయి. ఒకటి కాదు రెండు కాదు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) రైడ్స్ లో కొన్ని రూ. కోట్ల విలువైన అక్రమాస్తులు బయట పడ్డాయి. కొన్నేళ్లుగా సదరు తహసీల్దారు పై నివురు గప్పిన నిప్పులా అవినీతి ఆరోపణలు ఉండగా, వాటిని పటా పంచలు చేస్తూ ఏసీబీ అధికారులు అక్రమ లెక్కలు తేల్చారు. ఏక కాలంలో అనేక చోట్ల దాడులు నిర్వహించి అక్రమాస్తులు, భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ తహసీల్దారు ఇళ్లలో దాడులు నిర్వహించడం తో, ఇలాగే ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు తహసీల్దార్లు, రెవెన్యూ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు తెలుస్తున్నది. పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా పరిధి లోని ఖిలా వరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వరరావు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు తహసిల్దారు బండి నాగేశ్వరరావు నివాసాల్లో ఏక కాలంలో సోదాలను జరిపి ఆదాయానికి మించి ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకోవడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంచలనం కలిగించింది. బండి నాగేశ్వర్ రావు తహసిల్దారుగా ఉమ్మడి వరంగల్ జిల్లా లోని కీలకమైన వివిధ మండలాల్లో పనిచేశారు. హనుమకొండ జిల్లాలో కమలాపురం, ధర్మసాగర్, కాజీపేట, హసన్ పర్తి మండలాల్లో తహసీల్దారుగా పనిచేసిన నాగేశ్వర్ రావు ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఖిలా వరంగల్ తహసిల్దార్ గా బాధ్యతలు నిర్వహిస్తు న్నారు. ఖిలా వరంగల్ మండలానికి రావడానికి ముందు బండి నాగేశ్వర్ రావు పై హసన్ పర్తి, కాజీపేట మండలాల్లో పని చేసిన సమయంలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు తహసిల్దార్ బండి నాగేశ్వర్ రావు పై దృష్టి సారించినట్లు సమాచారం. ఆయన ఆదాయానికి మించి ఉన్నట్లు ఆస్తుల చిట్టాను గుర్తించిన తర్వాత ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులకు దిగినట్లు తెలిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బండి నాగేశ్వర్ రావుతో పాటు మరికొందరు తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులపై దృష్టి నజర్ పెట్టిన ఏసీబీ అధికారులు తాజాగా బండి నాగేశ్వర్ రావు నివాసాల్లో దాడులు జరపటం రెవెన్యూ శాఖలో కలకలం రేపింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని ఆరోపణలు ఎదుర్కొంటు న్న తహసిల్దార్ల జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే వీరిలో కొందరికి సంబంధించిన సమాచారా న్ని ఏసీబీ సేకరించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. శుక్రవారం మెరుపు దాడులు చేశారు. హన్మకొండ లోని ఆయన నివాసంతో పాటు సొంతూరైన ఖమ్మం లో ఏకకాలంలో సోదాలు జరిపారు. దాడుల్లో రూ. 1.15 కోట్ల విలువైన ఏడు స్థిరాస్తులు, రూ. 1.42 లక్షల విలువైన 17 ఎకరాల భూమి, 10 గుంటల వ్యవసాయ భూమి, రూ. 23.84 లక్షల విలువైన 70. తులాల బంగారు ఆభరణాలు, రూ.92,000 విలువైన 1.791 గ్రాముల వెండి వస్తువులు, రూ.34.78 లక్షల విలువైన రెండు ఫోర్-వీలర్లు, ఒక టూ-వీలర్, రూ. 3.28 లక్షల విలువైన 23 గడియారాలు, రూ.16.43 లక్షల విలువైన ఇతర గృహోపకరణాలు పట్టుకున్నారు. వీటన్నింటి విలువ సుమారు రూ.5.02 కోట్లకుపైగా ఉంటుందని ఏసీబీ అధికారులు తెలిపారు. మార్కెట్ విలువ ప్రస్తుత ప్రభుత్వ విలువ అంతకంటే, ఎక్కువగా కూడా ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా తహసీల్దార్ బండి నాగేశ్వర్ రావును ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసి, స్పెషల్ జడ్జ్ ముందు హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1064 కు కాల్ చేయవచ్చని ఏసీబీ కోరింది. ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొంది. వాట్సప్ నంబర్ 94404 46106 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది.

# మున్సిపల్ కార్మికులకు ఒక్కపూట పని అమలు చేయాలి

**లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుంది**

**సిఐటియు హసన్ పర్తి మండల మహాసభ పిలుపు**





**హన్మకొండ ఆగస్టు 29(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు హసన్ పర్తి మండల 2 వ మహాసభ హసన్ పర్తి లోని విజయ గార్డెన్ లో గత వారం రోజుల క్రితం పుట్ట రాజు అధ్యక్షతన జరిగింది. ఈ మహా సభకు సిఐటియు మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బరుపట్ల మహేష్ టి. ఉప్పలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి. ఉప్పలయ్య మాట్లాడు తూ..సిఐటియు మున్సి పల్ యూనియన్ గ్రేటర్ వరంగల్ హనుమకొండ కార్పొరేషన్ లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులం దరూ ఒక్క పూట పనిని కోరుకుంటున్నారని, ఇది రాష్ట్రంలో అనేక కార్పొరేషన్లు మున్సిపాలిటీ లలో అమలు జరుగు తున్నది. కానీ వరంగల్ కార్పొరేషన్ లో మాత్రం ఎందుకు అమలు చేయరని సిఐటియు మున్సిపల్ అధికారుల పట్ల చూపు తున్న వివక్షను, ఖండించా లని, టి ఉప్పలయ్య అన్నారు. మున్సిపల్ కార్మికులు నాలుగు సార్లు తంబు వేయటానికి అనేక ఇబ్బందులు పడుతున్నా రని, దీనివల్ల టైం కూడా వృధా అవుతుందని, ఏ పర్పస్ కోసం నాలుగు సార్లు తంబు వెయ్యాలని పెట్టారో, అది సాధ్యం కాదని ఆచరణలో రుజు వుతుందని టి ఉప్పలయ్య బరపట్ల మహేష్ అన్నారు. ఒక్క పూట పని అమలు చేసేంతవరకు మున్సిపల్ కార్మికులకు రెండుసార్లు మాత్రమే తంబు వేయించాలని సిఐటియు మహాసభ డిమాండ్ చేసింది. హార్టికల్చర్, వాటర్ సప్లై, మలేరియా విభాగాల లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కలెక్టర్ గెజిట్ ప్రకారం పెరిగిన వేతనాల ను వెంటనే అమలు చేయాలని హసన్ పర్తి మండల రెండవ మహాసభ తీర్మానం చేయడం జరిగింది. ఆల్ హెవీ వెహికల్స్ డ్రైవర్స్ పెరిగిన వేతనాలు 20500/రూ.లు ఏరియర్స్ తో సహా వెంటనే అమలు చేయాలని మహా సభలో మున్సిపల్ యూని యన్ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య మాట్లాడారు.అనంతరం రాబోయే మూడు సంవత్సరాల కాలం వరకు మున్సిపల్ కార్మికుల సమస్యలపై పని చేయడానికి 29 మంది సభ్యులతో మండల కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిసిఐటియు మున్సిపల్ యూనియన్ హసన్ పర్తి మండల అధ్యక్షులుగా సందెల బిక్షపతి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా జన్ను లక్ష్మణ్, సంఘాల రోహిత్ ఉపాధ్యక్షులుగా జి పాపయ్య, లింగాల ప్రియాంక, జన్ను రజిత. గౌరవ అధ్యక్షులుగా పుట్ట రాజు, మండల కార్యదర్శి గా బొంకూరి నాగరాజు సహాయ కార్యదర్శులుగా గాదె కుమార్, మేకల కిషోర్, సంఘాల సందీప్, కోశాధికా రిగా సంఘాల ప్రణయ్, గౌరవ సలహాదారుగా రేణికుంట్ల కొమురయ్య, కూర సుజాత వీరితో పాటు మరో 15 మందితో మొత్తం 29 మంత్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# క్రీడలు విద్యార్థినీ విద్యార్థుల జీవితాల్లో ఒక భాగం కావాలి

**• ప్రస్తుత పరిస్థితుల్లో చదువుతోపాటు విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు కూడా చాలా అవసరం • జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా చదరంగం కోచ్ వానరసి జగన్‌కు సన్మానం • సన్మానించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు**

**షాద్ నగర్,ఆగస్టు 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత సమాజ పరిస్థితులలో విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరం అంటూ, క్రీడల వలన మానసిక శక్తితో పాటు, శారీరక శక్తి కూడా పెరుగుతుందని, క్రీడలలో విజయం సాధిస్తే క్రీడాకారుల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని, క్రీడలలో నైపుణ్యం సంపాదించుకుంటే ఒక మనిషి ఎంతో ఎత్తుకు ఎదగవచ్చని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని, చదరంగం ఆడటం వలన మానసిక శక్తి మరింత బలపడుతుందని, జ్ఞాపకశక్తి బాగా పెరిగి చదువులో ఉన్నతంగా ఉంటామని, పోటీ పరీక్షలను తట్టుకొని విజయం సాధించే దిశగా పయనిస్తామని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ అన్నారు. ఈరోజు హాకీ దిగ్గజం ధ్యానచంద్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, కళాశాల పూర్వ విద్యార్థి షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ ను ఆత్మీయంగా శాలువతో సన్మానించి సత్కరించారు. క్రీడాకారులకు సమాజంలో ఒక మంచి గుర్తింపు ఉంటుందని, విద్యార్థిని విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడలను కూడా నేర్చుకుని, క్రీడల్లో నైపుణ్యం సంపాదించుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. క్రీడా అధ్యాప కురాలు నదిరా నేతృత్వంలో విద్యార్థుల కోసం చెస్, క్యారమ్స్, వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడల్లో పోటీలు అద్భుతంగా తమ ప్రతిభ చాటారు. అనంతరం విజేతలకు విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రిన్సి పల్ కమలా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, క్రీడాకారుడు జగన్ సంయుక్తంగా బహు మతులు అందజేశారు. విద్యార్థుల్లో ఉత్సాహవంతమైన క్రీడా స్ఫూర్తిని రగిలిం చింది. కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ శాంతి, జ్యోతి, దేవయ్య, యాదయ్య, జయ, అరుణ, సుష్మ, చామంతి, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

